బతుకమ్మ
5 నవంబర్ 2023

# లోపలి కమ్మల్లో..

కవర్ స్టోరీ




| | |
|---|---|
| ఒక సీఈవో.. డైరీ! | 8 |
| స్పెషల్ దత్తపుత్రులు! | 5 |
| నయా మాల్.. | 6 |
| కథ.. | 16 |
| జాయ సేనాపతి.. | 22 |



కార్‌వాన్ కబుర్లు 13


# సమస్తం నీలోనే...




నీలో అన్నీ ఉన్నాయి; నీలో లేనివి లేవు.. ఇదే విజ్ఞాన శాస్త్రం చెబుతోంది. నీలో కవి ఉన్నాడు. శాస్త్రకారుడు ఉన్నాడు. నీలో సప్త సముద్రాలున్నాయి. పర్వతాలున్నాయి. పక్షులున్నాయి. చరాచర సృష్టి అంతా ఉంది. అయితే రెక్కలు ముడుచుకుని గూట్లో నిద్రిస్తున్న గువ్వలా ఉంది. అందుకే నీ మహిమ నీకు తెలీదు. మొదట నీవు చేపలా నేలమీద ఈదావు. మృగంలా చేతుల్ని కూడా కాళ్లలా వాడి నాలుగింటి మీద నడిచావు. తర్వాత రెండు కాళ్లమీదనే నడిచావు; నెమ్మదిగా సూర్యచంద్రులు నడిచే ఆకాశాన్ని చూడగలిగావు. పశుపక్ష్యాదులు గ్రహణాల్ని భూకంపాల్ని తుపానుల్ని ముందుగా తెలుసుకుంటాయి. వాటి శక్తులు నీలో ఉన్నాయి. సృష్టి చక్రమంతా నీలో తిరుగుతోంది. నీవు సంకల్పించాలే గానీ నీవు కాలేనిది ఏదీ లేదు. మరి నీవు కవివి ఎందుకు కాలేవు? అవగలవనే, భారతీయ ఆలంకారిక పరంపర అంతా తాత్పర్యార్థంగా చెపుతుంది. నీ అంతశ్చైతన్య శక్తిని ఆవరించిన పొరల్ని ఛేదించి ఆ శక్తిని నిర్ముక్తం చెయ్. దాని ఫలితం చూడు. ''సమాధి రాంతరః ప్రయత్నః బాహ్యస్త్వభ్యాసః తావు భావపి శక్తిముద్భాయ సతః'' అంటున్నాడు రాజశేఖరుడు, తన కావ్యమీమాంసలో. ఆ శక్తే ప్రతిభ!

**మొదట నీవు చేపలా నేలమీద ఈదావు. మృగంలా చేతుల్ని కూడా కాళ్లలా వాడి నాలుగింటి మీద నడిచావు. తర్వాత రెండు కాళ్ల మీదనే నడిచావు; నెమ్మదిగా సూర్యచంద్రులు నడిచే ఆకాశాన్ని చూడగలిగావు. పశుపక్ష్యాదులు గ్రహణాల్ని భూకంపాల్ని తుపానుల్ని ముందుగా తెలుసుకుంటాయి. వాటి శక్తులు నీలో ఉన్నాయి.**

* * *

కవిత్వంలో సహజమైన వర్తమాన భాష అవసరం. వచనంలో ఏది చెప్పాడనే దానికి ప్రధాన స్థానమున్నట్లే కవిత్వంలో ఎట్లా చెప్పాడనే దానికే ప్రధాన స్థానం ఉంటుంది; ఎందుచేతనంటే విశిష్టంగా చెప్పబడిన మాటే కవిత్వం కాగలదు; ఆ మాటకే మనిషిని మార్చే శక్తి ఉండగలదు.

**● గుంటూరు శేషేంద్ర శర్మ**
('కవిసేన మేనిఫెస్టో' నుంచి)

ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

పోస్టు ద్వారా
బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
ఈ-మెయిల్ : sunmag@ntnews.com